రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు.. టమాటా రూ.27, వంకాయ రూ.28, బెండ రూ.55, పచ్చిమిర్చి రూ.70, కాకరకాయ రూ.38, బీరకాయ రూ.38, కాలిఫ్లవర్ రూ.23, క్యాబేజీ రూ.18, క్యారెట్ రూ.37, దొండ రూ.35, ఆలుగడ్డ రూ.24, ఉల్లిగడ్డ రూ.24, గోకరకాయ రూ.45, దోసకాయ రూ.18, సొరకాయ రూ.13, పొట్లకాయ రూ.23, అరటికాయ రూ.11, చిక్కుడుకాయ రూ.75, చామగడ్డ రూ.26, మునగ రూ.35, కందగడ్డ రూ.40, బీట్‌రూట్ రూ.28, కీర రూ.35, బీన్స్ రూ.65, క్యాప్సికమ్ రూ.75. ఈ ధరలు శుక్రవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

ఆలయ పనుల్లో వేగం పెంచాలి


ఆలయ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న భాగ్యలక్ష్మి

మలక్‌పేట: వాంబే కాలనీ దుర్గమ్మ, ఎల్లమ్మ, మైసమ్మ దేవాలయ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మూసారంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి అన్నారు. అధికారులతో కలిసి గురువారం శాలివాహననగర్‌లోని ఆలయ నిర్మాణ పనులను పరిశీలించి మాట్లాడారు. ఆషాఢమాస బోనాల వరకు పనులు పూర్తి చేయాలని, కాలనీవాసులు అమ్మవార్లకు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకునే విధంగా వసతులు కల్పించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న పనులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాంచందర్, ప్రభాకర్, జీహెచ్‌ఎంసీ ఏఈ శరత్, సైట్ ఇంజినీర్ ఏడుకొండలు, వర్క్స్ ఇన్‌స్పెక్టర్ సత్తిరెడ్డి పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే

దిల్‌సుఖ్‌నగర్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆర్‌కేపురం భాష్యం పాఠశాల సీఈఓ చైతన్య అన్నారు. బుధవారం రాత్రి నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలకు ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించామని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

మలక్‌పేట: విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని శాలివాహననగర్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ తరుణ్‌దాస్ సూచించారు. మూసారంబాగ్ బీసీ హస్టల్లో యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి ప్రారంభించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. వైద్య శిబిరంలో ఆసుపత్రి పీహెచ్‌ఎన్‌వో స్వరూప రాణి, ఏఎన్‌ఎమ్‌లు రేణుక, సంతోష పాల్గొన్నారు.

ఎస్సీ శ్మశాన వాటికను అభివృద్ధి చేస్తా



ఎల్‌బీనగర్: సాహేబ్‌నగర్ ఎస్సీ శ్మశాన వాటికను రూ.26 లక్షలతో అభివృద్ధి చేస్తున్నామని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దుల చ్చిరెడ్డి తెలిపారు. శ్మశాన వాటికలో జరుగుతున్న అభివృద్ధి పనులను గురువారం ఆయన పరిశీలించి మాట్లాడారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాబయ్య, అంజయ్య, శేఖర్, రాజు, దేవరాజు, బలరాం, సుధాకర్, రమేష్, మధు, సంజీవ, స్వామి, శ్రీనివాస్, చిరంజీవి, నివాస్, మధు, భాను, హరి, కృష్ణ, మహేష్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

స్థల వివాదంలో ఆర్టీసీ కండక్టర్‌పై దాడి

ఐదుగురి రిమాండ్

చైతన్యపురి: స్థల వివాదంలో ఆర్టీసీ కండక్టర్‌పై దాడి జరిగిన ఘటన సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి వివరాల ప్రకారం.. దిల్‌సుఖ్‌నగర్ ఆర్టీసీ డిపోలో పనిచేసే గుంతకండ్ల నర్సింహారెడ్డికి అతని చెల్లెలి భర్త కొసనం వెంకటరెడ్డికి సూర్యాపేట జిల్లా నాగారం బంగ్లాలోని ఓ స్థలం విషయంలో 2013 నుంచి కోర్టులో వివాదం నడుస్తుంది. కేసు వాపస్ తీసుకోవాలని నర్సింహారెడ్డిపై ఒత్తిడి తెస్తున్నాడు. గత నెల ఇదే విషయంలో వెంకటరెడ్డి అనుచరులు బెదిరించటంతో ఎల్‌బీనగర్‌లో కేసు పెట్టాడు. ఎల్‌బీనగర్ నుంచి దిల్‌సుఖ్‌నగర్ కారులో నర్సింహారెడ్డి వస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు అడ్డుకుని కారు అద్దాలు పగలగొట్టి కేసు వాపస్ తీసుకోకపోతే చంపుతామని బెదిరించారు. దీంతో వెంకటరెడ్డితో మరికొందరిపై సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి బుధవారం వెంకటరెడ్డితో పాటు సుభాష్, బాలామూర్తి, మధు, నరేందర్‌రెడ్డిను రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ఆషాఢమాస బోనాలు.. సిద్ధమవుతున్న ఆలయాలు

ఏర్పాట్లలో నిర్వాహకులు, కమిటీ ప్రతినిధులు


పోచమ్మ ఆలయంలో కొలువైన అమ్మవారు

మలక్‌పేట: నియోజకవర్గ పరిధిలోని మూసారంబాగ్, సలీంనగర్, అక్బర్‌బాగ్, మలక్‌పేట ప్రాంతాల్లో ఈ నెల 20న జరగనున్న ఆషాఢమాస బోనాల కోసం అమ్మవారి ఆలయాలను ముస్తాబు చేశారు. ఆలయాల ప్రధాన ద్వారం ఆర్చీలు ఏర్పాటు చేసి సుందరంగా తీర్చిదిద్దారు. శ్రీపురం కాలనీ నల్లపోచమ్మ దేవాలయం, గడ్డిఅన్నారం పోచమ్మతల్లి దేవాలయం, సాయినగర్ పోచమ్మ ఆలయానికి రద్దీ ఎక్కువగా ఉంటుందని ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన వసతులు కల్పిస్తున్నారు.

◆ మూసారంబాగ్ డివిజన్ ఒకప్పుడు గ్రామం. డివిజన్ పరిధిలోని సాయినగర్ కాలనీలో గతంలో వ్యవసాయ బావులు ఎక్కువగా ఉండటంతో ఈ ప్రాంతాన్ని గచ్చిబౌళిగా పిలిచేశారు. బండి కిష్టయ్య, బండి సాయన్న వ్యవసాయ భూమిలో వెలిసిన పోచమ్మ తల్లిని గ్రామ ప్రజలు గ్రామ దేవతగా కొలిచేవారు. సంవత్సర మొదటి పంటను పోచమ్మకు సమర్పించి మొక్కులు చెల్లించడం ఆనవాయితీ. దాదాపు 78 ఏళ్ల చరిత్ర కలిగినది ఈ దేవాలయం. 1967లో కిష్టయ్య, సాయన్న తమకు ఉన్న 6 ఎకరాల స్థలాన్ని వెంచర్‌గా చేసి ప్లాట్లుగా విక్రయించారు. ఆ వెంచరే ఇప్పుడు సాయినగర్ కాలనీగా వెలిసింది. ఆ సమయంలోనే వారు అమ్మవారి ఆలయాన్ని కూడా నిర్మించారు. అనుకున్న కోరికలు నెరవేరతాయని ఇక్కడి భక్తుల నమ్మకం. ఆనాటి నుంచి అమ్మవారికి ప్రతీ యేడు బోనాల జాతర, సింహవాహిని, బతుకమ్మ పండుగ అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు.

బోనాలు ప్రశాంతంగా నిర్వహించాలి

చాదర్‌ఘాట్: ఈ నెల 20న జరిగే బోనాల ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సౌత్‌ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ శ్రీకాంత్ అన్నారు. గురువారం ఓల్డ్‌మలక్‌పేట పోచమ్మ దేవాలయ కమిటీ ప్రతినిధులు ఆయనను కలిసి ఉత్సవాల ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, చొకి రవికుమార్, శివరాజ్, నారాయణరెడ్డి, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

27న హయత్‌నగర్ గ్రామంలో

హయత్‌నగర్: హయత్‌నగర్ గ్రామంలో ఈ నెల 27న నిర్వహించనున్న బోనాలకు అన్ని ఏర్పాటు చేసినట్లు డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. బోనాల ఏర్పాట్లపై గురువారం హయత్‌నగర్ ముదిరాజ్ సంఘంలో నిర్వహించిన గ్రామ పెద్దల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ దేవతలైన పోచమ్మ, కట్టమైసమ్మ, ఈదమ్మ, పెద్దమ్మ బోనాలను ఒకే రోజు నిర్వహిస్తామని ఆయా దేవాలయాల కమిటీలు వారికి కావాల్సిన ప్రతిపాదనలు ఇవ్వాలని కోరారు. పోచమ్మ దేవాలయానికి వెళ్లే దారిని బాగు చేయించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తామన్నారు. ఈ సమావేశంలో బాల్‌రాజ్, దర్శన్‌గౌడ్, శ్రీశైలం యాదవ్, శ్రీను, మల్లేష్, రాజు, లింగం సందీప్, రఘునాథ్ సతీష్ పాల్గొన్నారు.

19 మన్సూరాబాద్‌లో..

మన్సూరాబాద్: ఈ నెల 19 మన్సూరాబాద్‌లోని కంఠమేశ్వరస్వామి బోనాల ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు మన్సూరాబాద్ గౌడ సహకార సంఘం అధ్యక్షుడు, ఆలయ కమిటీ చైర్మన్ పాతూరి శ్రీధర్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆలయం బోనాల ఉత్సవాల కరపత్రాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉత్సవాలకు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, చింతల అరుణ సరేందర్‌రెడ్డిలతో పాటు పలువురు నాయకులు హాజరవుతారన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్‌గౌడ్, వెంకటస్వామిగౌడ్, నరేష్‌గౌడ్, సాయిదాస్‌గౌడ్, త్రిలోన్నాథ్‌గౌడ్, సునిల్‌గౌడ్, స్వాత్విక్‌గౌడ్, అనిల్‌గౌడ్ పాల్గొన్నారు.

డీసీపీకి ఆహ్వానం

చంచల్‌గూడ: ఈ నెల 20న కుర్మగూడ డివిజన్ మాదన్నపేటలో నల్ల పోచమ్మ దేవాలయంలో నిర్వహించే బోనాల జాతకు రావాలని సౌత్‌జోన్ డీసీపీ చైతన్యకుమార్‌కు గురువారం నిర్వాహకులు ఆహ్వానపత్రిక అందజేశారు. గత కొన్ని సంవత్సరాల నుంచి సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ నల్లపోచమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ తంగెళ్ల సుధీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబురావు, నర్సింగ్, విక్కీ, మోహన్, ప్రేమ్ పాల్గొన్నారు.


ఆలయ ముస్తాబు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి


సమావేశంలో మాట్లాడుతున్న నవజీవన్‌రెడ్డి


బోనాల ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న గౌడ సంఘం నాయకులు


డీసీపీకి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

దివ్యాంగుల పెళ్లి కానుకను రూ.2లక్షలకు పెంచాలి


డైరెక్టర్ శైలకు వినతి పత్రమిస్తున్న ఎన్‌పీఆర్‌డీ నాయకులు

చాదర్‌ఘాట్: భార్యాభర్తలు ఇద్దరూ వికలాంగులైన వారి పెళ్లి కానుకగా ప్రభుత్వం అందిస్తున్న రూ.లక్ష ప్రోత్సాహకాన్ని రూ. 2 లక్షలకు పెంచాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) అధ్యక్షుడు తుడుం రాజేందర్ కోరారు. ఈ మేరకు వేదిక ప్రతినిధులతో కలిసి ఆయన గురువారం ఆయన దివ్యాంగుల సంక్షేమశాఖ డైరెక్టర్ శైలజ, చైర్మన్ ముత్తినేని వీరయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భార్యాభర్తలిద్దరూ వికలాంగులైన కుటుంబాలు పెళ్లి అనంతరం అనేక ఆర్థిక కష్టాలు పడుతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో ప్రోత్సాహకాన్ని రెండు లక్షలకు పెంచితే వారికి ఆర్థిక భద్రత కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ షఫీ అహ్మద్, దైనంపల్లి మల్లిఖార్జున్, శబరిచావ్లా, మన్నే పోచయ్య, యం.మహేశ్వర్‌లు పాల్గొన్నారు.

నేడు ఉపకరణాల దరఖాస్తుల పరిశీలన



చాదర్‌ఘాట్: దివ్యాంగుల సహాయ ఉపకరణాల దరఖాస్తుల పరిశీలన ఈ నెల 18న హైదరాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ కార్యాలయంలో స్క్రూటినీ జరుగుతుందని సంక్షేమశాఖ అడిషనల్ డైరెక్టర్ రాజేందర్ తెలిపారు. వివిధ కేటగిరిలో 264 దరఖాస్తులు రాగా 256 మందిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

ఉపకరణాలు	టార్గెట్	అప్లికేషన్స్
1. మోటరైజ్‌డ్ వాహనాలు	102	123
2. బ్యాటరీ వీల్ చైర్స్	31	27
3. మొబైల్ ట్రిసైకిల్స్	41	11
4. మిని ట్రేడింగ్ ఆటో(బ్యాటరీ)	03	49
5. చిన్నవి వీల్‌చైర్స్	10	10
6. ల్యాప్‌టాప్స్	32	11
7. ల్యాప్‌టాప్స్ (హయ్యర్ ఎడ్యుకేషన్)	16	13
8. ట్యాబ్స్	24	04
9. 5జీ స్మార్ట్ ఫోన్స్	05	08

కలుషిత నీటి సరఫరా సమస్యకు పరిష్కారం



సైదాబాద్: డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కలుషిత నీటి సరఫరా అరికట్టడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి తెలిపారు. ఇటీవల సైదాబాద్‌లోని గ్రీన్‌ల్యాండ్ కాలనీలో కార్పొరేటర్ పర్యటించిన సమయంలో కాలనీలో కలుషిత నీరు సరఫరా అవుతుందని పలువురు ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. దాంతో వాటర్‌వర్క్స్ అధికారులతో చర్చించి సమస్య పరిష్కారంగా నూతనంగా పైప్‌లైన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గురువారం గ్రీన్‌ల్యాండ్ కాలనీలో నూతన పైప్‌లైన్ ఏర్పాటు పనులను కార్పొరేటర్ ప్రారంభించి మాట్లాడారు. సైదాబాద్‌లోని అన్ని కాలనీలు, బస్తీల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్‌వర్క్స్ డీజీఎం హస్మత్ అలీ, మేనేజర్ శ్రవణ్ కుమార్, మనోహర్, నరసింహ, కాలనీవాసులు మహమ్మద్, ఇంతియాజ్, అలీ పాల్గొన్నారు.

పార్కు అభివృద్ధికి ప్రత్యేక చర్యలు


వనస్థలిపురం: ఇంజినీర్స్ కాలనీలోని పార్కు స్థలం విషయంలో ఉన్న అడ్డంకులను తొలగించి పార్కును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం కాలనీలోని పార్కు స్థలాన్ని స్థానికులతో కలిసి పరిశీలించారు. స్థల వివాదంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో చర్చించడం జరిగిందని త్వరలోనే సిబ్బంది వచ్చి సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రామారావు, అశోక్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, భీమ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, దామోదర్ రెడ్డి, క్రిష్‌బాబు, నరసింహ, రవి, మదన్‌మోహన్‌రాజు పాల్గొన్నారు.

తలసీమియా వ్యాధిపై అవగాహన అవసరం



మన్సూరాబాద్: తలసీమియా వ్యాధిపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్‌రావు అన్నారు. రంగారెడ్డి జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్ కామినేని హాస్పిటల్‌లోని ఇందిరా ఆడిటోరియంలో గురువారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. తలసీమియా బాధితులకు కామినేని హాస్పిటల్స్ చేస్తున్న ఉచిత సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ అంజయ్య, జిల్లా వైద్యాధికారులు డాక్టర్లు పాపారావు, షిభా, పూనమ్, రాధిక, పూర్ణిమ, విజయలక్ష్మి, గీతా, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత


అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న రామదాసు తేజవత్

చైతన్యపురి: రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సౌత్ ఈస్ట్ ట్రాఫిక్ డీసీపి రామదాసు తేజావత్ అన్నారు. బేగంపేట టీటీఐ ఇన్‌స్పెక్టర్ నాగుల అశోక్ ఆధ్వర్యంలో గురువారం ఆర్టీసీ దిల్‌సుఖ్‌నగర్ సిటి డిపోలో రోడ్డు ప్రమాదాలు–నివారణ అనే అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు జరగవన్నారు. డైవర్లు ఆహారం, వ్యాయామంపై దృష్టి పెట్టాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని అలాంటి వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎం సమత, డిప్యూటీ మేనేజర్ పావని, తదితరులు పాల్గొన్నారు.

మద్యంమత్తులో డ్రైవింగ్ చేస్తే చర్యలు తప్పవు



మలక్‌పేట: మద్యంమత్తులో వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. గురువారం మలక్‌పేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నల్లగొండ క్రాస్, మలక్‌పేట, మూసారంబాగ్ మెట్రో స్టేషన్, తదితర ప్రాంతాల్లో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలను సౌత్‌ఈస్ట్ జోన్ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రామదాసు, మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్‌తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో రాత్రిపూట మాత్రమే నిర్వహించే డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు ఇక నుంచి రోజంతా ఏ సమయంలోనైనా నిర్వహించనున్నట్లు తెలిపారు.

వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు రానివ్వొద్దు


అధికారులతో సమావేశమైన డీసీ వంశీకృష్ణ

ఎల్‌బీనగర్: వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని హయత్‌నగర్ సర్కిల్ డీసీ వంశీకృష్ణ అన్నారు. వర్షాకాలం, బోనాల పండుగ సందర్భంగా డీసీ గురువారం సర్కిల్ కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులు, కార్పొరేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరర్భంగా డీసీ మాట్లాడుతూ.. బోనాలకు దేవాలయల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేవాలయల వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వాహనాల దారి మళ్లింపు చేపట్టాలని సూచించారు. నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని, నాలాల్లో పూడికతీతలో నిర్లక్ష్యం వహించకూడదన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు నర్సింహారెడ్డి, చింతల అరుణ, మొద్దు లచ్చిరెడ్డి, కళ్లెం నవజీవన్ రెడ్డి, ఈఈ రమేష్‌బాబు, డీఈ కనకయ్య, మహ్మద్ రఫి, ఫైర్ ఆఫీసర్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి

జీఎస్‌ఐలో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్


విజేత జట్టుతో దేబుకుమార్ భట్టాచార్య

మన్సూరాబాద్: ఉద్యోగ బాధ్యతల్లో సతమతమవుతున్న ఉద్యోగులను క్రీడా పోటీలను ఉత్సాహం నింపిందని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అడిషినల్ డిప్యూటీ డైరెక్టర్ (జీఎస్‌ఐ ఏడీజీ) దేబుకుమార్ భట్టాచార్య అన్నారు. జీఎస్ రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన అనూప్ కాంబ్లీ రెండవ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు గురువారం ముగిసాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ పోటీల్లో తెలంగాణ టీమ్ విజేతగా నిలిచింది. ప్ర ప్రథమంగా మహిళా క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఈ ఏడాది నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీడీజీలు డాక్టర్ ఎల్‌పీ సింగ్, మహాపాత్రో, మారుతి, ప్రవీణ్‌కుమార్, అజయ్ నిర్వన్, రిక్రియేషన్ క్లబ్ సభ్యులు నరేందర్, రమేష్, సీసీ మాథ్యూస్, రసూల్‌ఖాన్, శ్రీనివాసరావు, శేఖర్, ఝాన్సీ, అనురాధ, తేజ పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

నాగోలు: ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యార్థం బండ్లగూడ డిపోలో శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మేనేజర్ వెంకటేశం గురువారం ప్రకటనలో తెలిపారు. శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల మధ్య ప్రయాణికుల ఇబ్బందులు ఇతర అంశాలపై ఫిర్యాదులు, సూచనలు చేసేందుకు 9959224058 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

నాణ్యమైన ఇంధనాన్ని ఇవ్వాలి

హస్తినాపురం: వినియోగదారులకు నాణ్యతతో కూడిన సేవలందించినప్పుడే మన్ననలు పొందుతారని ఎమ్మెల్యేలు, సబితఇంద్రారెడ్డి , సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం హస్తినాపురంలోని తెలంగాణ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏబీ ఫిల్లింగ్ స్టేషన్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రతిరోజు ఏదో ఓచోట కల్తీ జరుగుతుందని అలాంటి వాటికి తావులేకుండా ప్రజలకు నాణ్యమైన ఇంధనాన్ని ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అయిలేని యాదగిరిరావు, భీమాసాయికుమార్, నాయకులు కటికరెడ్డి అరవిందరెడ్డి, సత్యంచారి, బిజినేపల్లి వెంకటేశ్వరరావు, నర్సింహ్మారావు, రవి ముదిరాజ్, జక్కిడి రఘువీర్‌రెడ్డి, పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

హస్తినాపురం: ఓ ఇంట్లో పేకాడుతున్న ఆరుగురిని అరెస్టు చేసిన ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. జహంగీర్‌నగర్‌కాలనీలో ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఎల్‌బీనగర్ ఎస్‌వోటీ పోలీసులు ఆ ఇంటిపై దాడిచేసి ఆరుగురిని అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారు.

బస్సులను పునరుద్ధరించాలి


మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న కాలనీలవాసులు

నాగోలు: కొత్తపేట డివిజన్ పరిధి న్యూమారుతినగర్, సత్యనగర్, చైతన్యపురి కాలనీ మధ్య నిలిపివేసిన ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించాలని న్యూమారుతినగర్ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు బండ్లగూడ డిపో జనరల్ మేనేజర్ టి. వెంకటేశం, దిలసుఖ్‌నగర్ డిపో అసిస్టెంట్ మేనేజర్ పావనిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నీరంకి రవి మాట్లాడుతూ న్యూమారుతినగర్,సత్యనగర్, చైతన్యపురి ఇతర కాలనీలో బస్సులు లేని కారణంగా ఆటో దిల్‌సుఖ్‌నగర్ అమ్మవారి గుడి వరకు వెళ్లాల్సి వస్తుందని నగరంలో కోఠి, అమీర్‌పేట ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే రోడ్డుదాటి పావు కిలోమీటర్ దూరం వరకు వెళ్లి బస్సు ఎక్కాల్సి వస్తోందని మహిళలు, సీనియర్ సిటిజన్లకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాపోయారు. వినతి ఇచ్చిన వారిలో ప్రభాకర్, మదన్ మోహన్, శంకర్, ఆషిస్ రావు ఉన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి


పైపులైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ చింతల అరుణ

నాగోలు: అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తి చేయాలని నాగోలు డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ సూచించారు. గురువారం నాగోలు డివిజన్ పరిధిలోని అరుణోదయ కాలనీ రోడ్ నెంబర్-6 లో రూ. 16 లక్షల వ్యయంతో చేపట్టిన వరద నీటి కాలువ పైపులైన్ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. చాలా సంవత్సరాల నుంచి అరుణోదయనగర్ కాలనీలో అపార్ట్‌మెంట్స్ ఇళ్లలోకి వర్షపు నీరు వస్తుందని ఈ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు తన దృష్టికి తీసుకురాగా అధికారులతో చర్చించి పనులు ప్రారంభించినట్లు కార్పొరేటర్ తెలిపారు.

పుస్తకాల పంపిణీ..

నాగోలు: విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలి కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ అన్నారు. నాగోలు డివిజన్ పరిధిలోని జైపురి కాలనీ మండల పరిషత్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఆమె ఉప్పల్ మండల విద్యాధికారి రామారావుతో కలిసి నోటు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో మంచి సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్య ఉంటుందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బత్తుల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు అనంతరెడ్డి, మేరీ బ్యూల, గాయత్రి, రాజేశ్వరి, రమాదేవి పాల్గొన్నారు.